అప్పుడే 'అధికార' దందాలు

- పగ్గాలు చేపట్టి నెల గడవకముందే ఇసుక, మట్టి దందాలకు తెరలేపారు
- కాంగ్రెస్ చెప్పిన వంద రోజుల తరువాత ప్రజలకు వాస్తవాలను వివరిద్దాం
- బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా

బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

చంద్రుగొండ, జనవరి 6: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నెల రోజులైనా గడవక ముందే ఆ పార్టీ నాయకులు నియోజకవర్గ వ్యాప్తంగా దందాలు మొదలెట్టారని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆరోపించారు. మండలంలోని దామరచర్ల గ్రామంలో శనివారం బీఆర్ఎస్ మండల స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే కొందరు ఇసుక, మట్టి దందాలకు తెర లేపారని అన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, గెలిచిన పార్టీకి కొంత సమయం ఇద్దామని ఇన్నారు. 100 రోజుల్లో హామీలు నెరవేరుస్తామని రాష్ట్రప్రభుత్వం చెబుతున్నదని, ఆ గడువు పూర్తయ్యాక ప్రజలకు వాస్తవాలను వివరిద్దామని అన్నారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి త్వరలో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకుందామని, గెలుపునకు పునాది వేసుకుందామని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు దారా బాబు, జడ్పీటీసీ సభ్యుడు కొణకండ్ల వెంకటరెడ్డి, నాయకులు, ప్రజాప్రతినిధులు యూఎస్ ప్రకాశరావు, మేడా మోహన్‌రావు, నల్ల మోతు వెంకటనారాయణ, పూసం వెంకటేశ్వర్లు, లంకా విజయలక్ష్మి, గుగులోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల స్థాయి సమావేశం

దమ్మపేట రూరల్, జనవరి 6: బీఆర్ఎస్ దమ్మపేట మండల స్థాయి సమావేశం మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నివాసంలో ఆదివారం ఉంటుందని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్త లంతా హాజరు కావాలని కోరారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

గ్రామసభలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జారే

అన్నపురెడ్డిపల్లి, జనవరి 6: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండలంలోని అబ్బుగూడెంలో జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకే ప్రజాపాలన గ్రామసభలను ప్రభుత్వం నిర్వహిస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

చంద్రుగొండ, జనవరి 6: మండలంలోని మద్దుకూరు వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శనివారం పూజలు చేశారు. అన్నదానానని ప్రారంభించారు.

పెద్దమ్మగుడిలో పవిత్రోత్సవాలు ప్రారంభం

ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కూనంనేని

పాల్వంచ రూరల్, జనవరి 6: మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో మూడు రోజులపాటు జరిగే పవిత్రోత్సవాలను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శనివారం పూజలు చేసి ప్రారంభించారు. ఆలయ పవిత్రత, భక్తుల శ్రేయస్సు కోసం ప్రతి ఏటా ఉత్సవాలను నిర్వహిస్తారు. ఎమ్మెల్యేకు ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి అమ్మవారి శేష, వస్త్ర, ప్రసాదాలను అందించారు. ఆలయ అధికారులతో అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్షించారు. ఈవో రజనీకుమారి, ఆలయ కమిటీ చైర్మన్ మహీపతి రామలింగం, కొత్వాల శ్రీనివాసరావు, సాబీర్‌పాషా, ధర్మకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వ్యాపారుల సన్మానం

కొత్తగూడెం అర్బన్, జనవరి 6: వ్యాపారుల మనుగడ కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కొత్తగూడెం పట్టణ చిరువ్యాపారుల సంఘం కన్వీనర్ మొరిశెట్టి భవానీ ప్రసాద్, తాటిపల్లి శంకర్‌బాబు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కోరారు. శనివారం ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

క్యాబిన్‌పై నుంచి పడి వ్యక్తి మృతి

దుమ్ముగూడెం, జనవరి 6: లారీ డ్రైవర్ అతివేగంతో వాహనం నడపడంతో క్యాబిన్‌పై నుంచి జారి పడి వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని చెరుపల్లిలో శనివారం చోటుచేసుకుంది. ఏఎస్సై సత్యనారాయణ కథనం ప్రకారం.. భద్రాచలం తుమ్మలనగర్‌కు చెందిన పేరాల శేఖర్ (35) తన భార్య అంజలితో కలిసి ఎటపాకలో జీవిస్తున్నాడు. ఈ క్రమంలో శేఖర్ శనివారం పత్తి లోడు చేసేందుకు గ్రామస్తులతో కలిసి మండలంలోని మారాయిగూడేనికి వచ్చి మినీ లారీ (ఏపీ39వై 7191) క్యాబిన్‌పై తోటి కూలీలతో కలిసి ప్రయాణిస్తున్నాడు. డ్రైవర్ కేత నాగరాజు మూలమలుపు వద్ద అతివేగంగా వాహనాన్ని నడపడంతో క్యాబిన్‌పై కూర్చున్న శేఖర్ జారి కింద పడడంతో లారీ వెనుక టైరు ఎక్కి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య అంజలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి..

గుండాల, జనవరి 6: క్షణికావేశంలో పురుగుల మందు తాగిన వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని రోళ్లగడ్డ గ్రామానికి చెందిన సనప నాగేశ్వరరావు (45) బంధువుల గ్రామానికి వెళ్లేందుకు ఖర్చుల నిమిత్తం శుక్రవారం రాత్రి భార్యను డబ్బులు అడిగాడు. రాత్రి సమయంలో వద్దని, తెల్లవారుజామున ఇస్తానని భార్య సారక్క చెప్పింది. దీంతో అడిగిన డబ్బులు ఇవ్వలేదనే మనస్తాపంతో పురుగులమందు తాగాడు. గ్రామస్తులు గమనించి గుండాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతిచెందాడు. ఎస్ఐ రాజశేఖర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

షాపు ఎదుట రుణదాతల ఆందోళన

పాల్వంచ, జనవరి 6: పాల్వంచలోని శ్రీధనలక్ష్మి జ్యువెలరీ షాపు యజమాని లంకా రాముకు డబ్బు లిచ్చిన బాధితులు శనివారం ఆందోళనకు దిగారు. తాము ఇచ్చిన డబ్బులు తమకు తిరిగి ఇవ్వాలని కొంచాడా కృష్ణ స్వాతి దంపతులు తమ బంధువులతో కలిసి వచ్చి షాపు ఎదుట ఆందోళనకు దిగడంతో వాగ్వాదం జరిగింది. వ్యాపార నిమిత్తం రూ.75 లక్షలు ఇచ్చామని, తమకు డబ్బులు ఇవ్వమంటే కారణాలు చెబుతూ తిప్పుకుంటున్నాడని ఆరోపించారు. దీంతో షాపు ఎదుట ఘర్షణ వాతావరణం నెలకొంది. షాపు యజమాని తనపై దాడి చేశారంటూ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణ ఎస్సై రాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సారపాకలో రెండు ట్రాక్టర్లు స్వాధీనం

సారపాక, జనవరి 6: జామాయిల్ కర్రను రవాణా చేస్తూ అధిక లోడుతో వెళ్తున్న రెండు ట్రాక్టర్లను భద్రాచలం ఎంవీఐ తిరుపతి శనివారం సారపాకలో స్వాధీనం చేసుకున్నారు. అనంరతం వాటిని డిపోకు తరలించారు. సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేశారు.

అటవీ సంరక్షణపై సదస్సు

జూలూరుపాడు, జనవరి 6: అడవులను కాపాడుకోవడం, వాటిలోని వన్యప్రాణులను సంరక్షించుకోవడం మనందరి బాధ్యత అని జూలూరుపాడు ఎఫ్ఆర్‌వో ప్రసాదరావు పేర్కొన్నారు. అటవీ ప్రాంతాలకు సమీపంలోని గూడేలు, తండాల్లో అటవీ అధికారులు శనివారం సమావేశాలు నిర్వహించారు. అడవుల ప్రాముఖ్యత, అడవి జంతువుల సంరక్షణ, అటవీ సంరక్షణ చట్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అధికారులు లక్ష్మీనర్సు, కిషన్ పాల్గొన్నారు.

పత్తి కాంటాలో మోసం..

చర్ల, డిసెంబరు 6: రైతులు పండించిన పంటను దళారులు దోపిడీ చేస్తున్నారు. మండలంలోని దోస్మిళ్ల పల్లి గ్రామానికి చెందిన రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేసేందుకు మర్రిపాడు గ్రామానికి చెందిన కొందరు దళారులు వచ్చారు. దళారులు ఎలక్ట్రానిక్ కాంటా తెచ్చి రైతుల పత్తిని కాంటావేస్తూ సెల్‌ఫోన్‌తో ఆపరేట్ చేస్తూ రైతులను మోసగిస్తున్నట్లు రైతు కారం రామకృష్ణ తెలిపారు. శనివారం తన పత్తిని తప్పుడు కాంటా వేస్తుండగా పట్టుకొని నిలదీయడంతో సెల్ ఫోన్ అక్కడ వదిలి పారిపోయినట్లు తెలిపాడు.

రైల్వేగేట్‌కు మరమ్మతులు.. వాహనదారులకు ఇక్కట్లు..

రామవరం, జనవరి 6 : కొత్తగూడెం – ఖమ్మం ప్రధాన రహదారిపై వేపలగడ్డ వద్ద ఉన్న రైల్వే క్రాసింగ్ గేట్ మరమ్మతులకు గురికావడంతో శనివారం వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. నిత్యం వేలాది వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ రహదారిపై ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. శనివారం రైలు వచ్చి వెళ్లిన తర్వాత కూడా గేట్లు తెరుచుకోలేదు. తీరా ఏంటని చూస్తే అవి పని చేయడం లేదు.. దీంతో మరమ్మతులు చేపట్టడంతో సుమారు గంటసేపు వాహనాలు బారులు తీరాయి.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All

OWN BUSINESS OFFER

★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580-All

CHANGE OF NAME

I, NARSAMSETTI KOTESWARA RAO (OLD NAME) S/O, NARSAMSETTI CHALAMAIAH, R/O. H.NO.6-2-46/C/4/1, ZAMMIBANDA NEAR SIDDAREDDY COLLEGE, KHAMMAM DIST. TELANGANA STATE, HEREBY CHANGE MY NAME AS NARSAMSETTY KOTESWAR RAO (NEW NAME) S/O. NARSAMSETTY CHALAMAIAH FOR ALL PURPOSE.

CHANGE OF NAME

I, GRANDHAY PRASAD RAO, H/o. NAGAMANI (OLD NAME) R/o. H.No. 1-1-64, Jublipura, Khammam Urban Mandal, Khammam Dist, Telangana - 507003, hereby changed my wife name from NAGAMANI to GRANDHAY NAGAMANI (New name), Henceforth , I shall be called as GRANDHAY PRASAD RAO (S/o.Grandhay Bazaraiah), H/o. GRANDHAY NAGAMANI for all Purpose.

CHANGE OF NAME

I, GRANDEY NAGAMANI (old name) W/o. GRANDEY PRASAD RAO (old Name), Changed my & my husband name As GRANDHAY NAGAMANI (new name) W/o. GRANDHAY PRASAD RAO (new Name). R/o. H.No. 1-1-64, JUBLIPURA, Khammam Urban Mandal, Khammam Dist. (T.S.). Henceforth, I Shall be called as GRANDHAY NAGAMANI W/O. GRANDHAY PRASAD RAO For all purposes.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఖోఖో పోటీలో తలపడుతున్న బాలురు, విద్యార్థులతో వాలీబాల్ ఆడుతున్న పీవో ప్రతీక్‌జైన్, కబడ్డీ విజేతలైన బాలురకు ట్రోఫీ అందిస్తున్న పీవో ప్రతీక్‌జైన్

క్రీడల్లో అద్భుతాలు సృష్టించాలి

- ప్రభుత్వ సహకారాన్ని విద్యార్థులు అందిపుచ్చుకోవాలి
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- కిన్నెరసానిలో ముగిసిన రాష్ట్రస్థాయి క్రీడాపోటీలు

ఓవరాల్ చాంపియన్‌షిప్ సాధించిన భద్రాచలం ఐటీడీఏ జట్టుతో అధికారులు

పాల్వంచ రూరల్, జనవరి 6: గ్రామీణ ప్రాంతాల్లోని గిరిజన విద్యార్థులు ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడల్లో అద్భుతాలు సృష్టించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆకాంక్షించారు. భద్రాద్రి జిల్లా పాల్వంచ మండలం కిన్నెరసాని మోడల్ స్కూల్లో రాష్ట్రస్థాయి గిరిజన క్రీడల ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సహజంగానే దృఢంగా ఉంటారని, క్రీడా ఉపాధ్యాయులు వారిలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి తగిన శిక్షణ ఇస్తే అద్భుతాలు సృష్టించి ఐటీడీఏకు మంచిపేరు తెస్తారని అన్నారు. ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న బాలబాలికలు నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులను ఉత్సాహపర్చేందుకు పీవో ఆటల్లో పాల్గొన్నారు.

ఓవరాల్ చాంపియన్ ఐటీడీఏ భద్రాచలం..

కాగా, ఈ పోటీల్లో ఓవరాల్ చాంపియన్‌షిప్‌గా ఐటీడీఏ భద్రాచలం నిలిచింది. అథ్లెటిక్స్‌లో ఐటీడీఏ ఉట్నూర్ గెలుపొందింది. ఫైనల్స్‌లో భద్రాచలం బాలికలు వాలీబాల్‌లో మొదటిస్థానం పొందగా.. ఉట్నూర్ బాలికలు రెండో బహుమతి, భద్రాచలం బాలురు మొదటి బహుమతి, ఏటూరు నాగారం విద్యార్థులు రెండో బహుమతి సాధించారు. ఖోఖోలో బాలికలు మొదటి బహుమతి ఉట్నూరు, రెండో బహుమతి ఏటూరునాగారం, బాలురులో మొదటి బహుమతి ఉట్నూరు, రెండో బహుమతి భద్రాచలం సాధించారు. వాలీబాల్‌లో మొదటిస్థానం భద్రాచలం బాలికలు, రెండోస్థానం ఉట్నూరు, భద్రాచలం బాలురు మొదటి స్థానం, ఏటూరునాగారం బాలురు రెండో బహుమతి సాధించారు. విజేతలకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్‌లు బహుమతులు అందించారు. డీడీ మణెమ్మ, ఇతర అధికారులు డేవిడ్ రాజ్, చంద్రమోహన్, జహీరుద్దీన్, రుపాదేవి, బి.గోపాల్‌రావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన 'ప్రజాపాలన' గ్రామసభలు

- ఆరు గ్యారెంటీల కోసం పల్లెలు, పట్టణాల్లో వెల్లువెత్తిన దరఖాస్తులు
- పలు గ్రామాల్లో సభలను పరిశీలించిన ఎమ్మెల్యేలు, అధికారులు

సారపాక గ్రామసభలో అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

ఇల్లెందు రూరల్/ టేకులపల్లి/ చంద్రుగొండ/ చుంచుపల్లి/ ఆళ్లపల్లి/ దుమ్ముగూడెం/ సారపాక/ పర్ణశాల/ మణుగూరు టౌన్/ పాల్వంచ రూరల్/ కొత్తగూడెం అర్బన్/ జూలూరుపాడు, జనవరి 6: ఆరు గ్యారెంటీల అమలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన గ్రామసభలు జిల్లాలో శనివారం ముగిశాయి. గత నెల 28న మొదలైన గ్రామ, వార్డు సభలు శనివారం వరకూ కొనసాగగా.. ఆరు గ్యారెంటీల్లో యువ వికాసం మినహా ఐదు గ్యారెంటీల పథకాల కోసం ప్రజలందరూ దరఖాస్తు చేసుకున్నారు. వీటి ఆన్‌లైన్ ప్రక్రియ కూడా మొదలైంది. ఈ నెల 17 నాటికి అన్నింటినీ ఆన్‌లైన్ చేస్తామని అధికారులు చెబుతున్నారు. కాగా, శనివారం నాటి గ్రామ సభలను ఇల్లెందు, అశ్వారావుపేట, పినపాక నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. అర్హులందరికీ పథకాలను అందజేయడం కోసమే ఈ గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు చెపారు. ఇల్లెందులో 23,591 దరఖాస్తులు, టేకులపల్లిలో 16,816 దరఖాస్తులు, పాల్వంచలో 13,950, జూలూరుపాడు మండలంలో 11,852 దరఖాస్తులు అందాయి. సారపాక గ్రామసభను అదనపు కలెక్టర్ రాంబాబు, దుమ్ముగూడెం గ్రామసభను భద్రాచలం ఆర్డీవో మంగీలాల్ పరిశీలించారు. మణుగూరు మండలంలో 12,000 దరఖాస్తులు, పట్టణంలో 8,102 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ రాఘవరెడ్డి తెలిపారు.

గ్రామసభలతోనే అర్హులకు పథకాలు

కరకగూడెం, పినపాక ప్రజాపాలన గ్రామసభల్లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

కరకగూడెంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

కరకగూడెం/ పినపాక, జనవరి 6: గ్రామసభలతోనే అర్హులను గుర్తిస్తామని, అనంతరం వారందరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందజేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కరకగూడెం మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ప్రజలందరూ ఈ గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. తరువాత మండలంలో 22 మందికి మంజూరైన సుమారు రూ.22 లక్షల విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం పినపాక మండలం పాండురంగాపురం, ఎల్చిరెడ్డి గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లోనూ ఆయన మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

'ప్రజాపాలన' దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రారంభం

బూర్గంపహాడ్‌లో ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న డీపీవో లక్ష్మీ రమాకాంత్

అశ్వారావుపేట టౌన్/ బూర్గంపహాడ్/ గుండాల, జనవరి 6: ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ మొదలైంది. గ్రామసభల నిర్వహణ శనివారం పూర్తయింది. అదే రోజున, దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. అశ్వారావుపేట మండల వ్యాప్తంగా సుమారు 20 వేల దరఖాస్తులు వచ్చాయి. వీటిని పది రోజుల్లో ఆన్‌లైన్ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. దీంతో, శనివారమే ప్రక్రియ మొదలైంది. బూర్గంపహాడ్ మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను డీపీవో లక్కినేని లక్ష్మీ రమాకాంత్, గుండాలలో డీఎల్‌పీవో రాజీవ్‌కుమార్ పరిశీలించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: జడ్జి భానుమతి

పాల్వంచ, జనవరి 6: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యల పట్ల తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి సూచించారు. పాల్వంచ అనుబోస్ కాలేజీ ఆవరణలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. మహిళలు న్యాయస్థానాన్ని ఆశ్రయించినప్పుడు ఉచిత న్యాయాన్ని ఏ విధంగా పొందాలనే విషయాలపై అవగాహన కల్పించారు. కళాశాల డైరెక్టర్ భరత్ కృష్ణ, లయన్స్‌క్లబ్ బాధ్యులు అనుబ్రోలు రాంప్రసాద్, రేపాక ప్రసాదరావు, ఎండీ రంజాన్, మహిళలు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

టీకాల కార్యక్రమం నిరంతరం కొనసాగాలి: డీఎంహెచ్‌వో

చంద్రుగొండ, జనవరి 6: వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని గ్రామాల్లో నిరంతరం కొనసాగించాలని వైద్య సిబ్బంది జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ శిరీష ఆదేశించారు. మండలంలోని సీతాయిగూడెం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని శనివారం పరిశీలించారు. సిబ్బంది నిరంతరం గ్రామాల్లో అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లోనే గర్భిణులకు సాధారణ కాన్పులు జరిగేలా చూడాలన్నారు. జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి బాలాజీ, డాక్టర్ పియాంక, సిబ్బంది నాగభూషణం, కృష్ణయ్య, సుశీల పాల్గొన్నారు.

కరకగూడెం అటవీ ప్రాంతంలో పెద్దపులి కలకలం

కరకగూడెం, జనవరి 6: కరకగూడెం మండలం గొల్లగూడెం పాతపాడు సమీపంలో పెద్ద పులి అరుపులు కలకలం రేపుతున్నాయి. గ్రామస్తుల కథనం ప్రకారం.. శనివారం సాయంత్రం వ్యవసాయ పనులు ముగించుకుని వస్తున్న రైతులకు అటవీ ప్రాంతంలో పెద్ద పులి గాండ్రించినట్లు అరుపులు వినిపించాయి. ఆ రైతులు భయాందోళనతో గ్రామంలోకి పరుగు తీశారు. వారి సమాచారంతో అటవీ అధికారులు వెంటనే ఆ అటవీ ప్రాంతానికి చేరుకున్నారు. పెద్ద పులి పాద ముద్రల జాడల కోసం వెతికారు. కానీ ఆనవాళ్లు కనిపించలేదు.

ఛత్తీస్‌గఢ్ ఏజెన్సీలో మందుపాతర నిర్వీర్యం!

కొత్తగూడెం క్రైం, జనవరి 6: ఛత్తీస్‌గఢ్ ఏజెన్సీలో భద్రతా దళాలను లక్ష్యంగా మావోయిస్టులు అమర్చిన మందుపాతరను శనివారం జవాన్లు నిర్వీర్యం చేసినట్లు తెలిసింది. బీజాపూర్ జిల్లా ధర్మారం అటవీ ప్రాంతంలో భద్రతా దళాలను టార్గెట్ చేసి మావోయిస్టులు మందుపాతరను అమర్చారు. నక్సల్స్ కూంబింగ్ ఆపరేషన్స్ నిర్వహిస్తున్న జవాన్లు మందుపాతరను గుర్తించి దాన్ని నిర్వీర్యం చేసినట్లు సమాచారం.

భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి పూజ

భద్రాచలం, జనవరి 6: భద్రాచలం సీతారామచంద్ర స్వామివారి దేవస్థానంలో అర్చకులు శనివారం తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య పూజలు, నిత్య హోమాలు, నిత్య బలిహరణం నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి సంప్రదాయబద్ధంగా నిత్యకల్యాణం జరిపించారు.

సింగరేణి క్యాలెండర్ ఆవిష్కరణ

ఇల్లెందు రూరల్/ రామవరం, జనవరి 6: సింగరేణి క్యాలెండర్‌ను ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ శనివారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఎస్‌వోటు జీఎం మల్లారపు మల్లయ్య, డీజీఎం (పర్సనల్) జీవి మోహన్‌రావు, అధికారులు పాల్గొన్నారు. సింగరేణి నూతన సంవత్సర క్యాలెండర్‌ను కొత్తగూడెం ఏరియా జీఎం శాలెంరాజు శనివారం కొత్తగూడెంలో ఆవిష్కరించారు.

క్యాలెండర్ల పంపిణీ..: మణుగూరు టౌన్, జనవరి 6: సింగరేణి నూతన సంవత్సర క్యాలెండర్లను పీకే ఓసీ ప్రాజెక్టు అధికారి తాళ్లపల్లి లక్ష్మీపతిగౌడ్ మణుగూరు ఏరియాలోని పీకేఓసీ2 గని ఉద్యోగులకు పంపిణీ చేశారు.

జాతీయస్థాయి పోటీలకు జిల్లా విద్యార్థులు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 6: ఈ నెల 9 నుంచి 12 వరకు న్యూఢిల్లీలో జరుగనున్న జాతీయస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు జిల్లా విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన ఐదుగురు విద్యార్థులను డీఈవో వెంకటేశ్వరచారి శనివారం అభినందించారు. గత నవంబర్ 13, 14 తేదీల్లో జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు. అనంతరం నవంబర్ 15, 16 తేదీల్లో రాష్ట్రస్థాయిలో హైదరాబాద్‌లో జరిగిన కళా ఉత్సవ్ పోటీల్లో పాల్గొని జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులు హాసిని, మల్లికార్జున్, షణ్ముఖవర్ధన్, చరణ్ తేజ్, యశ్వంత్ ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు.

'శ్రీరాగా'లో అలరించిన బెలూన్ బేబీ షో

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 6: మున్సిపాలిటీ పరిధిలోని మేదరబస్తీలో ఉన్న శ్రీరాగా ప్లే స్కూల్‌లో శనివారం బెలూన్ బేబీ షోను నిర్వహించారు. ఈ షోలో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ చిన్నారులు చక్కని అలంకరణలు, రంగురంగుల బెలూన్లతో అలరించారు. అనంతరం వారికి టీచర్లు బహుమతులు అందజేశారు. యాజమాన్య ప్రతినిధులు వరప్రసాద్, కవిత పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఎమ్మెల్యే కూనంనేని శుభాకాంక్షలు

కొత్తగూడెం అర్బన్, జనవరి 6: కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శనివారం కలెక్టర్ డాక్టర్ ప్రియాంకను కలిసి పుష్పగుచ్ఛా